
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 30
అక్టోబర్ 2024





పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి

## ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జిల్లా వ్యాప్తంగా 9 కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు మంత్రి

9



26 కోట్ల రూపాయల వ్యయంతో

# రోడ్డు పనులు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రావినూతల నుంచి పొద్దుటూరు వరకు రోడ్లు, భవనాల శాఖచే 11 కిలోమీటర్ల రహదారి విస్తరణ, పటిష్ట పనులు 26 కోట్లతో చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలం రావి నూతల గ్రామంలో పర్యటించి ఎం.డి.ఆర్. ప్లాన్ - మిగతా9లో

# దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలి



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

వ్యవసాయ ఆదాయంతో పాటు మరో ఆదాయ మార్గం కోసం ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు

ప్రతి సభ్యురాలికి సబ్సిడీపై 2 పాడి పశువులు పంపిణీ

ఇందిరా మహిళా డెయిరీ ద్వారా పాలతో నెలకు 25 కోట్ల సంపాదనకు అవకాశం

ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

10

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట..





**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి మంత్రి**

**తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్య, వైద్యంలో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి కి చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కష్టపడితే ఫలితం ఉంటుందని, కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు, బాధలు పడి, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచిస్తారని, పిల్లలు, తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో, వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని, ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు. ప్రయివేటు లో చదివితే మంచి డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు. విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని, 10 వేల మందిని ఉపాధ్యాయులుగా నియామకం చేసిందన్నారు. ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగి ఉంటుందని, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్సిటీ ల ఏర్పాటు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం చేసుకున్నట్లు, ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకొనున్నట్లు తెలిపారు. మహేంద్రా ని చైర్మన్ గా నియమించుకొని, మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో బ్రాంచులు ఏర్పాటు చేసుకుంటున్నట్లు, రాబోయే రోజుల్లో పాలేరు లో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నారు. నియోజకవర్గం లోని 4 మండలాల్లో హైస్కూలు కు 2 లక్షల చొప్పున 8 లక్షలు సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు చేశారు. కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో 8, 9, 10, ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవత్సరం 4వ తరగతి చదివే బాలిక 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏం చేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిదని, ప్రతి హైస్కూల్ లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరి ఉండాలని, ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మంచి ఫ్యాకల్టీ, మెరుగైన బోధనతో సేవలందించి, విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయకుమారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌన పోరాట దీక్షలో జర్నలిస్టులు.




**వేంసూర్ తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని దీక్ష.**

సత్తుపల్లి అక్టోబర్29 ప్రజా జ్యోతి. : గ్రీన్ ఫీల్డ్ హైవే పనులలో అనుమతి లేకుండా గుట్టను తవ్వి అక్రమంగా మట్టి తోలుతున్నారని వివరణ అడిగేందుకు వెళ్ళగా, దురుసుగా ప్రవర్తించిన తాసిల్దార్ పై నేటికీ చర్యలు తీసుకోకపోవడంతో, సత్తుపల్లి జర్నలిస్టులు మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట మౌన పోరాట దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని, మాకు న్యాయం జరగకపోతే సామాన్యులు పరిస్థితి ఏమిటని, పై అధికారులు ఎందుకు స్పందించరు అంటూ నల్ల బ్యాడ్జీలు మూతికి ధరించుకొని దీక్ష చేపట్టారు. జర్నలిస్టులను అవమానపరిచి మూడు రోజులకు గడుస్తున్నాగా చర్యలు లేకపోవడం బాధాకరమని, ఈలాంటి తాసిల్దారును ఎం ఏ రాజును సస్పెండ్ చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బర్ల వెంకట రామారావు, రామకృష్ణ, గురవయ్య, ఐ. శ్రీను, సతీష్, లింగగిరి రామకృష్ణ, రాంబాబు, సూర్య, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# వలస కూలీలకు రగ్గులు పంపిణీ చేసిన.... కొనకళ్ళ సుధా.



సత్తుపల్లి అక్టోబర్29 ప్రజా జ్యోతి. : సత్తుపల్లికి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు, సనాతన ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ వలస కూలీలకు మంగళవారం రగ్గులు పంపిణీ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు ప్రాంతం నుంచి మండల పరిధిలోని బుగ్గపాడు ప్రాంతంలో సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో కూలిపనులు చేసుకొనేందుకు వచ్చిన వలస కూలీలు, గుడారాలు వేసుకుని చలిలో ముగ్గుతున్నారనే విషయం తెలిసుకున్న సుధారాణి వారికి రగ్గులు, చిన్న పిల్లలకు స్వెటర్లు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలిలో మగ్గుతున్న వారికి రగ్గులు అందించి, మానవతను చాటుకున్నానని, నిరుపేదలైన వారికి సహాయం చేయటం ఆనందంగా ఉందని అన్నారు. వలస కూలీలు సుధారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి పొంగులేటి, శీలం కోటారెడ్డికి విడదీయరానిబంధం..





తల్లాడ, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్): రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తల్లాడ మండలం రామానుజవరం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నేత శీలం కోటారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని సెక్రెటరీయట్ లో క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి కోటారెడ్డిని ఆప్యాయంగా హత్తుకొని స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు చర్చించుకున్నారు. రామానుజవరం గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమఉంది గ్రామపంచాయతీగా ఆయన తీర్చిదిద్దిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్న ఓపెన్ హౌస్







## అడిషనల్ డీసీపీ ఆడ్మిన్

### "ఓపెన్ హౌస్" విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవములలో భాగంగా ( ఫ్లాగ్ డే ) పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ ప్రారంభించారు. అడిషనల్ డీసీపీ గారు స్వయంగా పోలీసులు వినియోగించే ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించారు. ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, శ్రమించే తీరు, పనివిధానం, తదితరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘిక శక్తులు, సంఘ విద్రోహశక్తులు గుమిగూడి అల్లర్లకు పాల్పడే సందర్భాల్లో నివారించేందుకు ఉపయోగించే వివిధ అత్యాధునిక ఆయుధాలు వాటి పనితీరు, టియర్ గ్యాస్ షెల్, వైర్లెస్సెట్, బాడీవోర్న్ కెమెరాలు, బాంబు డిస్పోజబుల్ సిబ్బంది వినియోగించే పరికరాలు, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్, సమాచారం కోసం ఉపయోగించే మ్యాన్ప్యాక్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యల సందర్భంలో పోలీసు జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్‌హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతికపరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, 303తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 9 ఎంఎం పిస్టల్, కార్బైన్,ఎంపీ-5కే సబ్మెషిన్ గన్, 0.22 రైఫిల్, 5.56 ఎంఎం ఇన్సాస్, 762ఎంఎం ఏకే 47, టియర్ గ్యాస్ గన్ ఆయుధాల పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఆర్ ఐ కామరాజు, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

---

## అక్రమ నిర్మాణాలు రోడ్డు మీద ఉన్నటువంటి ఆక్రమణలను నీ తొలగించిన మున్సిపాలిటీ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : 11 డివిజన్ కవి రాజు నగర్ లో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి షాపింగ్ షట్టర్లని టౌన్ ప్లానింగ్ సిబ్బంది డి.ఆర్.ఎఫ్ సిబ్బందితో కలిసి తొలగించడం జరిగినది . 43 డివిజన్లో ప్రశాంతి హాస్పిటల్ నుంచి జె ఆర్ ప్రసాద్ హాస్పిటల్ వరకు ఉన్నటువంటి రోడ్డుమీద డబ్బా కోట్లు బోర్డులు ఉన్నందున వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నందున వీటివల్ల ట్రాఫిక్ జామ్ ఎక్కువ అవుతున్నందున ఈరోజు ఉదయం రోడ్డు మీద పెట్టినటువంటి డబ్బాకొట్లని, బోర్డులని , ఆక్రమణలను తొలగించడం జరిగినది ఇకపైన ఈ రోడ్లో ఎవరు బోర్డులు గాని డబ్బా కొట్టులు గాని పెట్టరాదని పెట్టిన యెడల ఆ స్థల యజమానికి ఫైన్ విధించడం జరుగుతుందని టౌన్ ప్లానింగ్ సిబ్బంది చెప్పారు.

## శానిటేషన్ పనులు,పార్కుల మెయింటినెన్స్ ని పర్యవేక్షించిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గారు 43,44, 50, 51 పర్యటించి అక్కడ సానిటేషన్ పనులు ఎలా జరుగుతున్నాయి డివిజన్లో చెత్త కుప్పలు ఏమైనా ఉన్నాయా అనేది పరిశీలించడం జరిగినది అంతే ఆ డివిజన్లో ఉన్నటువంటి పార్కులో మెయింటినెన్స్ ఎలా ఉన్నది అనేది పరిశీలించారు 51 డివిజన్ లో సెంట్రల్ లైబ్రరీ దగ్గర డెబ్రిస్ తొలగించకుండా చాలా రోజుల నుంచి అలానే ఉంచుతున్నందున ఈరోజు అసిస్టెంట్ కమిషనర్ వెళ్ళినప్పుడు కూడా అలానే ఉన్నందురు జవాన్ అయినటువంటి లక్ష్మీనారాయణ నని ఆ డేబ్రిస్ ను గంట లోపల తొలగించి తనకు ఫోటోలు పంపాలని ఆదేశించడం జరిగినది ఒకవేళ పంపనీ ఎడల వారిపై శాఖ పరమైన చర్యలు చేపడతానని అన్నారు డివిజన్లో ఎక్కడ డేబ్రిస్ గాని చెత్తకుప్పలు గాని కనపడవద్దని సంబంధిత జవాన్ కి చెప్పారు. ఆ డేబ్రిష్ తొలగించడం జరిగినది

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సూపర్వైజర్లకు శిక్షణ.



సత్తుపల్లి అక్టోబర్29 ప్రజా జ్యోతి.: సత్తుపల్లి తహసిల్దార్ యోగేశ్వరరావ్ ఆధ్వర్యంలో మంగళవారం డీఎస్ఓ శ్రీకాంత్,సత్తుపల్లి నియోజకవర్గ పరిధి, లోని సూపర్వైజర్లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యోగేశ్వరరావ్ మాట్లాడుతూ నవంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించే దానిలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సోమవారం హైదరాబాదులో జిల్లా నుంచి ఆరుగురు టీ ఓ టిలు శిక్షణ తీసుకున్నారన్నారు. టి ఓ టి శిక్షణ తీసుకున్న డిఎస్ఓ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించామన్నారు. ఎన్యుమరేటర్ల ను పర్యవేక్షణ చేసేందుకు సుమారు పదిమంది ఎనిమరేటర్లను ఒక సూపర్వైజర్ ను నియమించామన్నారు. ఎన్యుమరేటర్లు మూడు రోజులు ప్రాథమిక సర్వే నిర్వహించి,గృహాలను గుర్తించి స్టిక్కర్ ను ఇంటికి కుడి భాగములో అతికించాలన్నారు. 15 రోజులపాటు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక్కొక్క ఇంటికి 30 నిమిషాల నుంచి 45 నిమిషాలు సమయం కేటాయించి కుటుంబ వివరాలను సర్వే నిమిత్తం ప్రభుత్వం రూపొందించిన ఫారంలో నమోదు చేయాలన్నారు . ప్రతిరోజు 10 కుటుంబాల వివరాలను సేకరించాలి. ఒక్కొక్క ఎన్యుమరేటర్ సుమారు 150 ఇండ్లను కేటాయించామన్నారు. కుటుంబం వివరాలు నమోదు చేయడానికి అన్ని వివరాలతో రూపొందించిన పుస్తకములో ముద్రించిన కోడ్ నెంబర్లు మాత్రమే నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి సర్వే చేసిన తేదీని వ్రాసి స్టిక్కర్ వేయాలన్నారు. త్వరలో ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఎన్యుమరేటర్లు చేసిన సర్వేలో 10% సూపర్వైజర్లు పర్యవేక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంపీ ఓ కృష్ణ,ఏ ఎస్ ఓ లు జ్యోతి, మధు, సంపత్ ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ మట్టా ఆధ్వర్యంలో 100 కుటుంబాలు బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక.






**సొంతగూటికి చేరుకున్న నారాయణపురం గ్రామస్తులు.**

**ఏకతాటిపై ఉందాం, అభివృద్ధికి సహకరిద్దాం..ఎంఎల్ఏ మట్టా...**

సత్తుపల్లి అక్టోబర్29 ప్రజా జ్యోతి.: మండల పరిధిలోని నారాయణ పురం గ్రామపంచాయతీ లో 100 కుటుంబాలు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, మాజీ ఎంపీటీసీ తుమ్మూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ గతంలో మేము కాంగ్రెస్ కంచుకోటలో ఉన్నామని,కొన్ని కారణాల వలన బిఆర్ఎస్ లో ఉన్నామని,కానీ మాకు తల్లి లాంటి పార్టీ కాంగ్రెస్ అని ఎక్కడైనా కాంగ్రెస్తోనే అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతోటి, మా గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ కు మాత్రమే సాధ్యమవుతుందని, కేవలం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోటి మేము కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నామని అన్నారు. అనంతరం సత్తుపల్లి శాసనసభ్యురాలు వారిని సాదరంగా ఆహ్వానించి,కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందర్నీ అభినందించిన అనంతరం ఆమె మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ఏకతాటిపై ఉందాం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం, మంత్రులు అండదండలు ఉన్న మన జిల్లా దేనికి ఇబ్బంది ఉండదు అని, ప్రజలు సంక్షేమాల కోసమే మనం పని చేద్దాము, అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చూపించాలని పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, మానుకోట ప్రసాద్, మట్టాచెన్నారావు,రఫీ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, ఎలపతి రెడ్డి సత్యనారాయణ రెడ్డి,గొర్ల సుబ్బారెడ్డి,దొడ్డ అంజిరెడ్డి, గంధ్ర మా ధవరెడ్డి,చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పుచ్చకాయల చెన్నారెడ్డి, గోపి ,సురేష్ ,తాటి రాఘవులు, భీమిరెడ్డి కేశవరెడ్డి,తెల్లూరి రాములు, వెంకటేశ్వరరావు,చావల రమణ,ఇమ్మడి రాఘవులు, నడిపల్లి వెంకటేశ్వరరావు, సామల సత్యనారాయణ, మోహన్ రావు, దురిసేట్టి రామకృష్ణ,పుచ్చకాయల సోమిరెడ్డి లతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ ప్రేమను చిరకాలం గుర్తుంచుకుంటా..







**నారాయణపురంలో బాలకృష్ణకు ఘన స్వాగతం..**

**మేళ్లతాళాలు డప్పు వాయిద్యాల నడుమ భారీ స్వాగతం..**

తల్లాడ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి న్యూస్): మీరు నాపై చూపిస్తున్న ప్రేమా, ఆప్యాయతను చిరకాలం గుర్తుంచుకుంటానని బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో బహుజన సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి అన్ని బాధలు అనుభవించానని, ఉన్నదాంట్లో కొంత సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో వీటిని అందిస్తున్నట్లు వెల్లడించారు. నాకంటే కోట్లు సంపాదించిన వారు చాలామంది ఉన్నారని, కానీ డబ్బే ఎప్పుడు శాశ్వతం కాదన్నారు. సాయం చేసినప్పుడు వారి కళ్ళల్లో కనబడే ప్రేమ, ఆప్యాయత, అనురాగం చిరస్థాయిగా గుర్తుంచుకుంటానని తెలిపారు. తొలుత సంఘసాని హరి ఆధ్వర్యంలో బాలకృష్ణకు మేళ తాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. బాలకృష్ణను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు రుక్మిణి, బోనాసి శ్రీనివాసరావు, తల్లాడ మాజీ జడ్పిటిసి కంచెపోపు వెంకటేశ్వర్లు, గొల్లమందల పద్మ, గ్రామస్తులు ఎలమంద, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ - పొలం బాట



పెనుబల్లి, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి: పెనుబల్లి మండల పరిధిలో ని మండాలపాడు గ్రామంలో బుధవారం విద్యుత్ శాఖ అధికారులు లంకపల్లి సెక్షన్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఏఈ భుజేంద్ర కుమార్ మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు వినియోగించుకునే మోటార్లకు కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని తెలిపారు. దీనివలన విద్యుత్ లో వోల్టేజ్ సమస్య రాకుండా ఉంటుందని అన్నారు. పంట పొలాలలో విద్యుత్ వైర్లు వేలాడుతున్న కరెంటు స్తంభాలు విరిగిన రైతులు వాటి వద్దకు వెళ్లకుండా సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి సెక్షన్ పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతునే రాజు చేయటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...ఎంఎల్ఏ మట్టా.





**గతంలో ఎవ్వరూ ఇవ్వని విధంగా క్వింటాకు 500 బోనస్.**

సత్తుపల్లి అక్టోబర్29 ప్రజా జ్యోతి. : రైతును రాజు చేయడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగారం, కాకర్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర రాకపోతే ఎలా అభివృద్ధి చెందుతారని, అందుకని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రతి గింజను ప్రభుత్వమే కొనే విధంగా చర్యలు తీసుకున్నారని. సన్నరకం ధాన్యానికి మద్దతుగా 500 రూపాయలు బోనస్ ఏర్పాటు చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వము అన్నారు. గతంలో ఎవరూ రైతుకు బోనస్ ప్రకటించలేదని, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధికి తోడ్పడిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్ననాగేశ్వరరావు,ఏవో శ్రీనివాసరావు,ఏపిఎం సుబ్బారావు , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) కోలగట్ల చెన్నారావు,కావేట అప్పారావు,ఉమా,దొడ్డ శ్రీనివాసరావు,శివ వేణు, ఐకెపి సిబ్బంది సీసీలు, ఏ ఈ ఓ లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై అవగాహన



పెనుబల్లి, అక్టోబర్29, ప్రజాజ్యోతి: పెనుబల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం మధ్యాహ్నం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంయుక్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ గురించి మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాదరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి పెనుబల్లి మరియు తహసీల్దార్ పెనుబల్లి ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నియమాలు జాగ్రత్తలు, రైతుల నుండి వచ్చే సమస్యలపై అవగాహన కల్పించారు. మండలంలోని ఐకేపీ , పిఏసిఎస్ వారి సెంటర్ ఇన్చార్జి, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన యాంటీ నార్కోటిక్స్ సదస్సు




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలో మంగళవారం జరిగిన యాంటీ నార్కోటిక్స్ అవగాహాన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా భవిష్యత్తుపై దృష్టి కేంద్రీకరించాలని, తోటి విద్యార్థులను జాగృత పరచడంలో సహాకరించటం ద్వారా దేశ పురోగతికి తోడ్పడాలని ఆయన తెలిపారు.తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్యర్యంలో జరిగిన ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలిస్ నార్కోటిక్స్ విభాగము మధు మోహాన్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడుక వల్ల విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని మరియు ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని, నార్కోటిక్స్ గా పరిగణించబడే డ్రగు, వాటి పర్యవసానాలు, భాదితులు మరియు వ్యాపారులపై చట్టప్రకారమైన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎఎ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యన్. శ్రీనివాసరావు, డా? జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు డాఎఎ కె. అమిత్ బింధాజ్, డా? టి, చరణ్ సింగ్, డా? కె. స్ఫూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి లో వ్యక్తిత్వ వికాస తరగతులు.





## చిన్ననాటి నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి... వెంకటేశ్వర బాబు.

సత్తుపల్లి అక్టోబర్29 ప్రజా జ్యోతి : విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తకనపఠనం ను అలవాటు( రీడింగ్ హాబిట్) చేసుకోవాలని,వ్యక్తిత్వ వికాస నిపుణులు జవ్వాది వెంకటేశ్వరబాబు (రిటైర్డ్ ఆర్టీసీ డిఎం) అన్నారు . మంగళవారం విశ్వశాంతి విద్యాలయం మరియు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల లో జరిగిన వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. గతంలో చదివి వర్తమానంలో చదవకపోతే,భవిష్యత్తులో నిరక్షరాస్యులు మిగలాల్సి వస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులకు గ్రంథాలయం అత్యంత దర్శనీయ ప్రదేశమని సూచించారు. రీడింగ్ అనేది అవసరం కోసం కాకుండా అలవాటుగా మారాలి అన్నారు. ఎంతో ఇష్టపడి చదివిన పుస్తకాన్ని కొందరు విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు పూర్తి కాగానే చింపి చిందరవందర చేయడం బాధాకరమన్నారు. మంచి పుస్తకాలు చదవని వారికి జీవితంలో ఎదుటివారిని అర్థం చేసుకునే శక్తి ఉండదన్నారు. చదవటం మానేసిన వారు ఆరిపోయిన కొవ్వొత్తి తో సమానం అన్నారు. ఉన్నత స్థితికి వెళ్లినప్పటికీ విద్యార్థులకు విలువలు ముఖ్యమన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ..
మార్కుల కోసం కాకుండా ,జ్ఞానం కోసం చదవాలని విద్యార్థులకు సూచించారు. నేటి కష్టం వెనుక వాటి సుఖం ఆధారపడి ఉందన్నారు. జ్ఞానం ఎంత తెలుసుకుంటే అంత అభివృద్ధి చెందుతుంది అన్నారు.
చదువుతో సంస్కారం, వ్యక్తిగత క్రమ శిక్షణ అలవరచుకోవాలి.,వ్యక్తగత క్రమ శిక్షణ వలన వృత్తిపరమైన జీవతంలొ ఎదుగుదల ఉంటుంది, అప్పుడు కుటుంబ జీవితం ఆనందమయంగా మారుతుంది. తద్వారా సామాజీక జీవనం లో మంచి గౌరవం లబిస్తుంది. ప్రతీ మనిషి ఎదుగుదల వెనుక తల్లి, తండ్రి మరియు గురువుల పాత్ర అనిర్వచనీయము.కనుక జీవితం ఎంత ఉన్నత స్దితికి ఎదిగినా ఈ ముగ్గురుని జీవితాంతం గుర్తుంచు కోవాలని తెలిపినారు.చేపట్టిన కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేస్తే గొప్ప విజయాలు సాధ్యమన్నారు. ఉన్నతంగా ఎదిగినప్పుడు మన సమస్యలు చిన్నగా కనిపిస్తాయన్నారు. కార్యక్రమ అనంతరం వెంకటేశ్వర బాబును విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సంస్థ బాధ్యులు ముదిగుండ్ల కృష్ణయ్య, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యం

**జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకేళ్తాం**

**వారం రోజుల వ్యవధిలో సభ్యత్వాల జారీ పక్రియను పూర్తి చేయాలి**

**ఏకతాటిపైకి వచ్చిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త ప్రకటన**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులందరికి వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యమని ,ఈ లక్ష్యసాధన కోసం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకు సాగాలని మంగళవారం ఖమ్మం నగరంలో జరిగిన మూడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ల సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది.ఇప్పటికే ఇళ్ళ స్థలాల పక్రియ అలస్యం అయ్యిందని ,దీపావళీ అనంతరం ఈ పక్రియ మరింత వేగిరపర్చేందుకు మూడు యూనియన్లు స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి సంపూర్ణ సహకారం అందించాలని నిర్ణయం తీసుకుంది.పదవులు ముఖ్యం కాదు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కడమే తక్షణ కర్తవ్యంగా ముందుకు సాగాలని సమావేశం అభిప్రాయపడింది.ఖమ్మం నగరంలో టి ఎన్ జివో కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశానికి ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు.సుధీర్ఘ చర్చల అనంతరం అర్హులైన జర్నలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు దక్కేందుకు హౌజింగ్ సోసైటితో కలిసి కార్యచరణలోకి దిగాలని సమావేశం అభిప్రాయపడింది.ఇందుకుగాను జిల్లాకు చెందిన డిప్యూటి ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తోపాటు రాష్ట్ర రెవెన్యూ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులను, జిల్లా కలెక్టర్ ను , సంబంధిత అధికారులను మూడు జర్నలిస్ట్ సంఘాల కు చెందిన 9మంది మంది స్టిరింగ్ కమిటి సభ్యులు ,హౌజింగ్ సోసైటి బాధ్యులు ఉమ్మడిగా కలిసి జర్జలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు అందేవిధంగా విన్నతిపత్రాన్ని అందజేసి వారి సంపూర్ణ సహకారాన్ని కోరాలని తీర్మాణించాయి.అక్రిడేషన్ కలిగిఉండి సొసైటి నిర్ణయించిన కాలపరిమితి ఉన్నవారికే హౌజింగ్ సోసైటిలో సభ్యత్వాల రశీదులు ఇవ్వాలని నిర్ణయించాయి.రానున్న వారం రోజుల వ్యవధిలోనే సభ్యత్వాల రశీదుల జారీ పక్రియను పూర్తి చేయాలని మూడు యూనియన్ల ప్రతినిధులు అభిప్రయపడ్డారు. ఇందుకుగాను నవంబర్ 2న మూడు జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన సమన్వయ కమిటి సభ్యులు సొసైటి డైరెక్టర్లతో సమావేశం కావాలని నిర్ణయించాయి.మూడు యూనియన్లతో ఏర్పాటైన సమన్వయ కమిటి సలహాలు,సూచనలను సొసైటి గౌరవించాలని కూడా తీర్మాణం చేయడం జరిగింది.ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) తరుపున ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకులు నర్వనేని వెంకట్రావ్,టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,కార్యదర్శి చిర్రా రవి, జిల్లా నాయకులు బి.ఉదయ్ కుమార్ ,టియుజెఎఫ్ (ఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ**

**సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి**

**సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్



చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్, సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు, మార్గదర్శకాలు, ముద్రణ, స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పురోగతిని జిల్లా వారీగా ఏ రోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.

కరీంనగర్ నుంచి పాల్గొన్న లిరాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణపై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ అయ్యే విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.విసి లో పాల్గొన్న లిరాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసి వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇల్లు మిస్ కాకుండా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టిక్కర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోప్యత పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.అనంతరం ధాన్యం కొనుగోలుపై మంత్రి ఉత్తమ్ కుమార్ సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే ధాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కుటుంబాల ఆదాయ వివరాలు నమోదు అంశంలో ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్ అవసరమవుతుందా, కుల వివరాలు సేకరణ సమయంలో బీసీ-సీ వర్గాలకు చెందినవారు ఎస్సీలుగా తెలిపితే ఎలా నమోదు చేయాలి మొదలగు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ వీడియో సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు పాల్గొనగా, మధిర తహసీల్దార్ కార్యాలయం నుండి వి.సి. లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, తహసీల్దార్, మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి పైప్ లైన్ పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**త్రాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :వరదల కారణంగా దెబ్బతిన్న కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ వరదల కారణంగా దెబ్బతిన్న నేపథ్యంలో 31 గ్రామాలకు ప్రస్తుతం స్థానిక వనరుల నుంచి త్రాగునీరు అందుతుందని, వీరికి



త్వరలోనే శుద్ధి చేసిన జలాలను సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కట్టలేరు మిషన్ భగీరథ పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తయ్యే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కు ఉప ముఖ్యమంత్రి సూచించారు.సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ దగ్గర నీరు క్లియర్ కాగానే పునరుద్ధరణ పనులు రింగ్ బండ్ వేసి చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేశామని తెలిపారు. ప్రస్తుతం కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ పరిధిలోని 31 గ్రామాలకు స్థానిక వనరుల నుంచి నీటి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ సదా శివకుమార్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ వాణిశ్రీ, డీఈ వెంకటేశ్వర్లు శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్లు మణిశంకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ అక్రమాలపై విచారణ ఏది ?


**మౌనం వెనుక అధికారుల మతలబు ఏమిటి**


**రాష్ట్ర రిజిస్టర్ కో- ఆపరేటివ్ సొసైటికి ఫిర్యాదు**

**కల్లూరు సొసైటి పై 51 ఎంక్వయిరీ వేయాలి**

**అడ్డుకున్న అక్రమార్కులు వంత పాడుతున్న అధికారులు**







కల్లూరు అక్టోబర్ 29(ప్రజా జ్యోతి ): న్యాయం కోసం అధికారుల గుమ్మం తొక్కిన బాధితులు.మీరు వార్తలు రాస్తారు మేము మూటలు కురిపిస్తాం మమ్ములను ఎవరు ఏమి చేయలేరంటున్నా ప్రబుద్ధులు తగ్గేది లేదంటున్న అక్రమార్కులు. పర్మనెంట్ ఉద్యోగం రాకుండా అడ్డుకున్నారు.2021 జీవో 41 ప్రకారం జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలలో భర్తి చేసిన ఉద్యోగాలు మాత్రం మాకు రాకుండా అన్యాయం చేశారు.సుమారు 12 లక్షలు ధాన్యం కొనుగోలు కమిషన్ అవినీతి అక్రమాలపై కల్లూరు లో ఎక్కడ చూసినా ఏ మూలన చూసినా ఇదే చర్చ ఇంత బహిరంగంగా మండలంలో పలు ఆరోపణలు గుప్పుమంటున్నా ఇప్పటివరకు చర్యలు శూన్యము కావడంతో ప్రజలకు ఈ ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం పొంచి ఉంది.సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ న్యాయం కోసం అన్నింటికీ తెగించి కడుపు మండిన బాధితులు కదం తొక్కారు... ఇకనైనా అధికారులు మేల్కొంటారా... అక్రమార్కులు ఇచ్చే మూటలు తీసుకొని అన్యాయాన్ని మూట గట్టుకుంటారా తేల్చాసింది బాసులే....! మండల పరిధిలోని కల్లూరు ప్రాథమిక సహకార పరపతి సంఘంలో 51 ఎంక్వయిరీ జరిగితేనే అవినీతి,అక్రమాలుపెద్ద మొత్తంలో బయటపడే పరిస్థితి ఉంది.గత సంవత్సరం కాలముగా సొసైటీలో పలు అవినీతి అక్రమాలు జరిగాయని తమ గోడు వెళ్లగ్రక్కుకున్న కనీసం ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని ఐదు సంవత్సరాలు అదే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసిన తోట ప్రవీణ్ ఆవేదన.ఉన్న ఉద్యోగం నుండి వెళ్లిపోయేటట్టు ఎన్నో ఇబ్బందులు పెట్టి వచ్చే ఉద్యోగం రాకుండా అడ్డుపడి రావాల్సిన కమిషన్ డబ్బులు ఇవ్వకుండా కార్యాలయంలో గోడ్డు చాకిరి చేయించుకొని ఇబ్బందులు గురి చేశారని నెత్తి నోరు కొట్టుకున్న ఏ ఒక్కరూ కనికరించరారేయని కన్నీరు మున్నేరుగా విలపించాడు.తమ బాధలు పట్టించుకుని తీర్చే నాధుడు లేడా అంటూ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు.ఇంత జరిగినా పలు పత్రికలో కథనాలు వచ్చిన ఏ ప్రజా ప్రతినిధి ఏ అధికారి కన్నెత్తి చూడకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అక్రమార్కులకు వంత పాడుతున్న పరిస్థితి దారుణంగా ఉందని బోరున ఏడ్చాడు.అవినీతి అక్రమాలపై సమగ్ర సమాచారం సేకరించిన ప్రవీణ్ అధికారులు కనికరించకపోతారా నాకు ఉద్యోగం రాకుండా పోతుందా అని ఆశతో మళ్లీ అధికారుల గుమ్మం ఎక్కాడు.తప్పుడు పత్రాలతో ఖమ్మం జిల్లాలోని కల్లూరు సహకార పరపతి సంఘం సీఈవో గా చలామణి అవుతున్న బీరవల్లి శ్రీనివాసరావు పై తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధికారికి ఫిర్యాదు చేశాడు.02/02/2019 నుండి 05/01/2024 వరకు డైలీ వేజ్ రూపేనా కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించానని తెలిపారు.కల్లూరు సహకార సంఘంలో ప్రస్తుతం సీఈఓ గా ఉన్న బీరవల్లి శ్రీనివాసరావు సబ్ స్టాప్ గా ఉండి సదరు సంఘమునందు స్టాఫ్ అసిస్టెంట్గా 06/04/2006న విధులలో జాయిన్ అయ్యానని అందువలననే 2022లో అప్పటి సంఘ సీఈవో రిటైర్మెంట్ అవ్వటం వలన సంఘ పాలకవర్గం తీర్మానం మేరకే సీఈఓ గా ఎన్నుకోబడినానని ఆయన తెలిపి ఉన్నారు.ఉద్దేశపూర్వకంగా పాలకవర్గాన్ని కూడా అతను స్టాప్ అసిస్టెంట్ అని నమ్మించారు.కానీ అతను సంఘములో సబ్ స్టాప్ గా మాత్రమే ఉద్యోగంలో 06/04/2006న విధులలో జాయిన్ అయినాడు.గత నాలుగు సంవత్సరము నుండి ప్యాడి కమిషన్ రూపంలో వచ్చిన సొమ్మును మాకు ఇవ్వకుండా ఇచ్చినట్లుగా చూపించారు. కమిషన్ గురించి పలుమార్లు సంబంధిత సీఈఓ ను సంప్రదించగా ఎటువంటి సమాధానం లేకపోగా నీ దిక్కు ఉన్నచోట చెప్పుకో పైసా కూడా ఇవ్వనని చెప్పి బెదిరిస్తూ మానసికంగా శోభ పెడుతున్నారని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ,జిల్లా కలెక్టర్ ఖమ్మం డిసిఓ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.కమిషన్ గురించి అడిగిన రోజు నుండి నన్ను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేయడం వలన అట్టి ఒత్తుడిలకు తట్టుకోలేక నా అంతట నేనుగా విధులు నుండి వైదొలిగినాను.ధాన్యం కొనుగోలు పై వచ్చిన కమిషన్ సుమారు 12 లక్షల రూపాయలను కూడా నొక్కేశారు.సబ్ స్టాప్ గా ఉన్న వ్యక్తికి,స్టాప్ అసిస్టెంట్గా ఉన్న వ్యక్తిని కాదని సీఈవో గా అధికారం ఇచ్చుట వలన ఆయన మమ్ములను బెదిరిస్తున్నారని ఆ ఫిర్యాదులో ఉన్నది.సంఘం నందు ఆయన అనేక అవకతవకలకు పాల్పడుతూ అక్రమాలు చేయుచున్నాడు.ఇట్టి విషయము గతంలో అనేక దినపత్రికలలో ప్రచురించబడిన సందర్భంలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. సంఘములో అనేక అక్రమాలు జరుగుతున్నాయని గతంలో సాక్షాత్తు సంఘం డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహరావు తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారికి,సంబంధిత డీసివో ఖమ్మం వారికి పలుమార్లు ఫిర్యాదు కూడా చేశారని సదరు ఫిర్యాదులో భాగంగా 05/02/2024న కల్లూరు సొసైటి నందు విచారణ జరిగిందని చెప్పారు.విచారణ సమయంలో సాక్షాత్ సంఘ సీఈవోగా చలామణి అవుతున్న బీరవెల్లి శ్రీనివాసరావు 06/04/2006న సంఘం నందు కార్యవర్గ తీర్మానం ప్రకారం క్లర్కుగా జాయిన్ అయ్యానని లిఖితపూర్వకంగా తెలిపి అధికారులను బురిడీ కొట్టించాడు.గతంలో సీఈవోగా పనిచేసి పదవి విరమణ పొందిన ఎం.వి.ఆర్.బి చారి ప్రస్తుతం సీఈఓ గా చలామని అవుతున్న శ్రీనివాసరావు యొక్క సర్వీస్ రికార్డ్ రాయటం జరిగింది.కానీ ప్రస్తుతం అట్టి రికార్డు కూడా వేరే వాళ్ళు రాసినట్లుగా తారుమారు చేసినట్లు,గత కొద్దిరోజులుగా ఇట్టి విషయం కూడా పలు పత్రికలలో వచ్చిన అధికారులు ఎవరూ దీని మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదని,సదరు వ్యక్తి కేవలం సబ్ స్టాప్ మాత్రమే అని స్టాఫ్ అసిస్టెంట్ కాదు అని తెలియజేసే సంఘం యొక్క ఆడిట్ రిపోర్ట్ 2022 కంటే ముందు బ్యాంకు వారు చేసే క్వార్టర్లీ ఇన్స్పెక్షన్ అన్ని పరిశీలించి అక్రమంగా సీఈవో చలామణి అవుతున్న సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని,మేము పడ్డ కష్టానికి మాకు రావలసిన ధాన్యం కొనుగోలు కమిషన్ మాకు ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ,జిల్లా కలెక్టర్ ఖమ్మం వారికి, జిల్లా సహకార అధికారి వారికి ఫిర్యాదు చేయటం జరిగిందని తెలిపారు.

కోస మెరుపు ఏమిటంటే ... 2019-2020లో కల్లూరు సొసైటీలో సబ్ స్టాప్ గా బి శ్రీనివాసరావు పనిచేస్తుండగా 2020-21నుండి2021-22 లో అధికారులు ఇచ్చిన రెండు సంవత్సరముల ఆడిట్ రిపోర్ట్ లో వెకెంట్ చూపించలేదు.ఎందుకంటే ఆయన బాగోతం బయటపడుతుందని 2022-23లో మాత్రమే అధికారులు ఆడిట్ రిపోర్టులో వెకెంట్ ఉన్నట్లు చూపించారు.సొసైటీ పుట్టిన నాటినుండి సబ్ స్టాప్ లేడా రెండు సంవత్సరాలు సబ్ స్టాప్ ఎందుకు చూపించలేదు కారణం ఏంటి అన్న విషయాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు నిజాలు బయటికి వచ్చే అవకాశం ఉంది.


ఇంతటి అవినీతి అక్రమాలకు పాల్పడినా... అధికారులు మౌనం దాల్చడం వెనుక వున్న రహస్య%శీ% ఏమిటన్నది ఎవరికి అంతు చిక్కని ప్రశ్నలా మిగిలింది.జరిగిన అవినీతి అక్రమాలు బయట పడాలంటే కల్లూరు సొసైటీ పై 51 ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నారు.

## మహా పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ



పెనుబల్లి, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి: పెనుబల్లి మండలం లో వచ్చేనెల అనగా నవంబర్ 11 వ తారీకు సోమవారం నాడు పెనుబల్లి గ్రామం పాతబస్తీ నందు నాగుల నాగేశ్వరరావు(మిల్క్ స్వామి) గురుస్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ యొక్క పోస్టర్స్ ను కంచికచర్లలోని శ్రీ శివ సాయి క్షేత్రంలో అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ పద్మనాభన్ నంబూద్రి స్వామీజీ(పప్పా గురుస్వామి) చే మంగళవారం ఆవిష్కరించటం జరిగినది. కావున యావత్ మంది భక్తులు అయ్యప్ప మాలదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహా పడి పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నాగుల నాగేశ్వరరావు గురుస్వామి కోరారు.


## మండల సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేసిన సిపిఎం బృందం



**సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

తిరుమలాయపాలెం, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి :తిరుమలాయపాలెం మండలం లోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి సిపిఎం మండల కమిటీ వినతి.... తిరుమలాయపాలెం మండలంలో 40 గ్రామపంచాయతీలు శివారు గ్రామాలు కలిపి 76 గ్రామాల నుండి ప్రజలు నిత్యం పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో ఆఫీస్, వైద్య విధాన పరిషత్ కు ప్రతిరోజు వందలాది మంది ప్రజలు మండల కేంద్రానికి వస్తున్నప్పటికీ పబ్లిక్ టాయిలెట్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం సిపిఎం ప్రతినిధి బృందం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేయగా స్పందించిన మంత్రి పొంగులేటి స్థానిక ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ను పిలిపించి తక్షణమే మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు, మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎండిఓ ఆఫీస్ కాలి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ఎస్బిఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని హాస్పిటల్లో ఎక్స్రే, జనరేటర్ స్కానర్స్ సదుపాయాలను ఏర్పాటు చేసి హాస్పటల్ అభివృద్ధికి సహకరించాలని, షాదీ ఖానా పనులు ప్రారంభించాలని, రైతుల రుణమాఫీ చేయాలని కోరుతూ మంత్రి కి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రి చొరవ చూపి పరిష్కరించాలని ఆయన కోరారు అనంతరం మంత్రి మాట్లాడుతూ పబ్లిక్ టాయిలెట్ ని రేపే స్థలం చూసి పనులు ప్రారంభించాలని ఎండిఓని ఆదేశించడం జరిగింది. మిగతా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పుల్లూరి నాగేశ్వరరావు, కొలిచలం స్వామి, నెరసుల వెంకటేష్, పూలేబోయిన ముత్తయ్య, కొమ్ము నాగేశ్వరరావు, పాపిట్ల సత్యనారాయణ, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

# పాతర్లపాడు లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రంప్రారంభం.



తిరుమలాయపాలెం, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి :తిరుమలయపాలెం మండలం పాతర్లపాడు లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంబొత్సవం సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన పత్తి లో కోత విధిస్తే సహించబోము, వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తాం, ఈసంవత్సరం అధిక వర్షాలతో పత్తి పంట నష్ట పోయారు రెండు లక్షల ఎకరాల్లో 20 టన్నుల పంట ఉత్పత్తి అవుతుంది, తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసాం, మద్దతు ధర ఇవ్వడం తో పాటు 12 శాతం ఉండే విధంగా చూసుకోవాలి, ఇది రైతుల పక్షపాత ప్రభుత్వం ఎరైతుకు ఎక్కడ ఇబ్బంది కలగొద్దని విప్లవాత్మక మార్పులు చేసం 18 వేల కోట్ల రుణమాఫీ చేసామని, ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నారని, అర్హులైన రైతులందరికీ తల తాకట్టు పెట్టి అయినా రుణమాఫీ చేస్తాం, డిసెంబర్ లోపే 13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం, అర్హులైన పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వబోతున్నాం, ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇల్లు కట్టిచారో ఇప్పుడు కూడా అలాగే ఇస్తాం. వరికి సన్నారకం వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పాము, ఇవ్వబోతున్నమ్. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకుపోవాలి, సీసీఐ నామ్స్ ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి.

ఒక్క కేజీ తరుగు తీయొద్దు....కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు పిర్యాదు చేస్తే అధికారులమీద చర్యలు తీసుకుంటాం. రైతులకు ఎక్కడ నష్టం కలుగకుండా చూడాలి.రైతుల అవసరం, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత మనపై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, తహసిల్దార్ పివి రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఏపీఎం అలివేలుమంగా, ఏపీవో నరసింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఏవో సీతారాం రెడ్డి , మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి కాటన్ జిన్నింగ్ మిల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ వెంకన్న, మేనేజర్ ఎస్ కృష్ణమూర్తి, ఇన్చార్జులు సాయి కుమార్, అరుణ్ కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, తాటికొండ కిరణ్, కొప్పుల అశోక్, బెల్లం శ్రీనివాస్, బోడ మంగీలాల్, మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి, పోట్ల కిరణ్, దూదిమెట్ల వెంకట్, తిమ్మిడి వెంకట్, మేకల సైదులు, తురక వేణు, చిప్పరపల్లి రమేష్, పొదిల కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట..





రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి

తిరుమలాయపాలెం, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య, వైద్యంలో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కష్టపడితే ఫలితం ఉంటుందని, కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు, బాధలు పడి, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచిస్తారని, పిల్లలు, తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో, వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని, ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు. ప్రయివేటు లో చదివితే మంచి డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు, విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని, 10 వేల మందిని ఉపాధ్యాయులుగా నియామకం చేసిందన్నారు. ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుందని, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్సిటీ ల ఏర్పాటు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం చేసుకున్నట్లు, ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకొనున్నట్లు తెలిపారు. మహేంద్రా ని చైర్మన్ గా నియమించుకొని, మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో బ్రాంచులు ఏర్పాటు చేసుకుంటున్నట్లు, రాబోయే రోజుల్లో పాలేరు లో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నారు. నియోజకవర్గం లోని 4 మండలాల్లో హైస్కూలు కు 2 లక్షల చొప్పున 8 లక్షలు సైన్స్ ల్యాబ్స్ ను మంజూరు చేశారు. కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో 8, 9, 10, ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవత్సరం 4వ తరగతి చదివే బాలికలు 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏం చేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిదే, ప్రతి హైస్కూల్ లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరి ఉండాలని, ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మంచి ఫ్యాకల్టీ, మెరుగైన బోధనతో సేవలందించి, విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, తహసిల్దార్ పివి రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఏపీఎం అలివేలుమంగ, ఏపీవో నరసింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఏవో సీతారాం రెడ్డి, తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం బి విజయకుమారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, తాటికొండ కిరణ్, కొప్పుల అశోక్, బెల్లం శ్రీనివాస్, బోడ మంగీలాల్, మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, పోట్ల కిరణ్, దూదిమెట్ల వెంకట్, తిమ్మిడి వెంకట్, మేకల సైదులు, తురక వేణు, చిప్పరపల్లి రమేష్, పొదిల కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించటం లో రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాలు విఫలం చెందాయి



పాలేరు అక్టోబర్ 29 ప్రజా జ్యోతి : ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించటం లో రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాలు విఫలం చెందాయి అని ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం కుసుమంచి మండలం కేంద్రంలో ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల కరపత్రాలను సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపోంగు మల్లేష్ ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ కలిసి విడుదల చేశారు.ఈసందర్బంగా ఉపేందర్ మాట్లాడారు. దేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడంతో నిరుద్యోగ సమస్య అంతకంత పెరిగిపోవడమే కాకుండా దేశ ఆర్థిక ప్రగతి సైతం కుంటుపడుతుందన్నారు. ఉపాధి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేవని తెలిపారు. పాలకుల ఎంతసేపటికి ప్రవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారి వ్యవస్థలపైనే ఆధారపడినంత కాలం దేశ ఆర్థిక సమతుల్యత సాధ్యం కాదన్నారు. పాలకుల చర్యల కారణంగా దేశం లో గత 10 ఏళ్లలో వందలాది ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.నవంబర్ 3న ఏదులాపురంలో నిరుద్యోగ సమస్య, పాలకులు అవలంబిస్తున్న విధి విధానాల పరిష్కారాల కోసం యువకుల్లో రాజకీయ చైతన్యం కలిగించడం కోసం ప్రొఫెసర్ ఖాసీం చే రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రదిప్, వేంకటేష్, వినయ్, నాగరాజు, జిల్లా మహేష్, నవీన్ పాల్గొన్నారు.

# విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి.

### . రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేసిన మంత్రి

### ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన మంత్రి

పాలేరు అక్టోబర్ 29 ప్రజా జ్యోతి : విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, అధికారం లోకి వచ్చిన రెండు నెలల్లోనే 637 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్ప కాలనీ, బారుగూడెం గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో రూ. 13.50 లక్షల చొప్పున నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గోళ్లపాడు గ్రామంలో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతులు చదువుతున్న బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటు కు దీటుగా తీర్చిదిద్దామన్నారు. అన్ని వసతులతో పాటు, ఇంగ్లీష్ మీడియం బోధన చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న చిన్నచూపు పోయేలా టీచర్లు, అధికారులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్గించాలన్నారు. మీ కుమారుడు, మనవడి చదువుపై ఎలాగైతే శ్రద్ధ తీసుకుంటారో, అలా ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గ ప్రతి మండలానికి ఒక హైస్కూల్ లో పూర్తి స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.



నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగివుంటుందని, ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో ఏర్పాటుచేసినదని, దీని మూడు శాఖలు మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో ఏర్పాటు అవుతాయని, త్వరలో పాలేరులో కూడా దీని శాఖ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం బాలికలకు సైకిళ్ల పంపిణీ చేస్తామని, ఈ సంవత్సరం 7వ త్వరగతి చదివే విద్యార్థిని వచ్చే సంవత్సరం 8వ తరగతిలో చేరగానే సైకిల్ అందజేస్తామని మంత్రి తెలిపారు. ఇంటి దగ్గర అమ్మా, నాన్నలు ఎంతో కష్టపడి చదివిస్తారని, పిల్లలు బాగుగా చదువుకొని, వారి ఆశలు నెరవేర్చాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం రూరల్ మండల ఎంపిడిఓ కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఇఓ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 26 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు పనులు....



-మొదటిపేజీ తరువాయి

నిధులు 26 కోట్ల అంచనా వ్యయంతో రావినూతల నుండి ప్రొద్దుటూరు వరకు ఆర్ అండ్ బి రహదారి కి.మీ. 0/0 నుండి 11/0 వరకు చేపట్టిన పటిష్ట, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, బోనకల్ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు 26 కోట్లతో చేపట్టిన రెండు లైన్ల రోడ్డు విస్తరణ, పటిష్ట పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, బోనకల్ తహసీల్దార్ ఏ. పున్నంచందర్, ఎంపీడీఓ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం గోల్ తాండ లోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో సిసిఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా పత్తి రైతులకు ఎంతో నష్టం వాటిల్లిందని అన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల్లో పత్తి పండించగా, 18 నుండి 20 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉండాలన్నారు. 9 కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో సిసిఐ కొనుగోలు ఏర్పాటుచేసి, మద్దతు ధరకు రైతుల నుండి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ నిబంధనల 8 నుండి 12 శాతం వరకు తేమ ఉన్న పత్తి కి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, తేమ శాతం ఉన్న రైతు నుండి అర కిలో తరుగు రూపేణా కట్ చేసిన ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదోడి ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో ఏ రైతుకు ఇబ్బంది కల్గవద్దని విప్లవాత్మక చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు, ఇంకనూ 13 వేల కోట్ల రుణమాఫీ రాబోయే డిశంబర్ లోగా పూర్తి చేతామని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ చేస్తామని మంత్రి అన్నారు.

కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికి దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని వచ్చే నెల 1, 2 తేదీల్లో ప్రారంభించనున్నట్లు, మొదటి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు, విడతల వారిగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి అన్నారు.

రైతులు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాలుకు 5 వందల బోనస్



అదనంగా చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ధాన్యం లో తేమ శాతం నిబంధనల మేరకు వచ్చేలా ఒకట్రెండు రోజులు ఇంటివద్దనే ఆరబెట్టి తీసుకురావాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్ ఉంటుందని, ఏ ఇబ్బంది, ఫిర్యాదు ఉన్న ఆ నెంబర్ కి ఫోన్ చేయాలని, అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపడతారని మంత్రి అన్నారు.

అంతకుముందు మంత్రి తిరుమలాయపాలెం మండలం బీరోలు పెద్ద చెరువు కు రూ. 3 కోట్లతో చేపట్టనున్న చెరువు ఆధునికీకరణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా చేపట్టనున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్క్ ఆర్డర్ ప్రకారం పనుల నాణ్యత లో రాజీ లేకుండా, అగ్రిమెంట్ తేదీ లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ సిలార్ సాహెబ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి


దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర మండల కేంద్రం, సిరిపురంలో పర్యటించారు. సిరిపురంలో 26 కోట్ల అంచనా వ్యయంతో సిరిపురం నుండి నెమలి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్ట పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాతబడి శిధిలావస్థలో ఉన్న కళాశాల గదులను, లైబ్రరీ, ప్రిన్సిపాల్ రూం లలో వెళ్లి పరిశీలించి ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు ఫోన్ లో మాట్లాడి వెంటనే కళాశాలను సందర్శించి, కంప్లీట్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు.మధిర రెడ్డి గార్డెన్స్ లో ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించి మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి మహిళల చేత పాల వ్యాపారం చేయించేందుకు ఇందిరా మహిళా డెయిరీ సంస్థను ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష నేడు నెరవేరుతుందని అన్నారు.

గతంలో ఆహార ధాన్యాలు దొరకకపోవడం వల్ల దేశంలో కోట్ల మంది ప్రజలు ఆకలితో మరణించారని, దీనిని గమనించిన దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారని, ఆయన వేసిన పునాదులతో అనేక నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించు కున్నామని, దీని వల్ల నేడు మనకు సరిపోయే ఆహార ధాన్యాలే కాకుండా ప్రపంచానికి ఎగుమతి చేసే స్థాయికి మన దేశం ఎదిగిందని అన్నారు.

నాగార్జునసాగర్ బహుళ సార్థక ప్రాజెక్టు ద్వారా మధిర నియోజక వర్గం పరిసర ప్రాంతాల్లో ఆయకట్టు నీరు రావడం వల్ల పంటలు పండిస్తూ, పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. వ్యవసాయ ఆదాయానికి తోడు పాడి రైతుల ఆదాయం జత చేస్తే కుటుంబాలు మరింత నిలదొక్కుకుంటాయనే ఆలోచనతో ఇందిరా మహిళా మహిళా డెయిరీను 2013 లో రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు.

మధిర ప్రాంతం పరిధిలో వ్యవసాయాధారిత జీవనం తప్ప మరో దారి లేదని, దీనిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నాగార్జునసాగర్ తో పాటు కట్టలేరుపై, మున్నేరుపై ఆనకట్ట నిర్మించుకొని సాధ్యమైనంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నామని, డ్రిప్ ఇరిగేషన్ కూడా తయారు చేసుకున్నా మని అన్నారు.

మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టి సారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కుటుంబంలో తండ్రి వ్యవసాయం ద్వారా ఆదాయం సమకూరిస్తే, తల్లి పాడి పశువుల ద్వారా కొంత ఆదాయం సంపాదించి కుటుంబం మెరుగైన జీవనం సాగించేందుకు సహాయపడుతుందని, ఇటువంటి అనేక ఉదాహరణలు మనందరికీ తెలుసని అన్నారు.



కుటుంబం దగ్గర డబ్బులు ఉంటే పిల్లలను మంచి చదువులు చదివిస్తారని, చదువు కున్న పిల్లలు కుటుంబాల స్థితిగతులను పూర్తిగా మారుస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోవాలనే కలతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.

ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు కోసం 9.5 ఎకరాల స్థలం సేకరించి భూమి పూజ కూడా చేసామని, ప్రత్యేక రాష్ట్ర విభజన ఉద్యమాలు, గత ప్రభుత్వం మహిళల పట్ల ఆలోచన లేకుండా ఈ డెయిరీని పక్కన పడేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆపడంతో పాటు మహిళల 500 రూపాయల తినేసారని గతంలో తప్పుడు ప్రచారాలు కూడా చేశారని, మహిళలు ఇచ్చిన డిపాజిట్ సొమ్ము ఎవరు కొట్టేయకుండా జాగ్రత్తగా కాపు కాయడం జరిగిందని, నేడు దాదాపు 40 లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యం రాగానే మొదటి సమావేశం ఇందిరా మహిళా డెయిరీ పైనే నిర్వహించామని అన్నారు. 20 వేల మహిళలు ఇందిరా మహిళా డెయిరీలో సభ్యులుగా ఉన్నారని, వీరికి తల రెండు పాడి పశువులు అందిస్తామని, దీని ద్వారా రోజూ దాదాపు 2 లక్షల 40 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, నెలకు 25 కోట్లకు పైగా మహిళలు సంపాదించే అవకాశం ఉందని అన్నారు.

పాలు మాత్రమే కాకుండా మజ్జిగ, నెయ్యి, వెన్న, స్వీట్స్ అమ్మకాలు కూడా కలిపితే సంవత్సరానికి ఇందిరా మహిళా డెయిరీ టర్నోవర్ 500 కోట్లు దాటుతుందని అన్నారు. దేశం మొత్తం ఇందిర మహిళా డెయిరీ వైపు చూసేలా అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో ఉన్న బిడ్డ చదువుకోవాలని, కుటుంబ అవసరాల కోసం ఎవరి దిక్కు చూసే పరిస్థితి రావద్దని, ఇతరులకు సాయం చేసే దిశగా కుటుంబాలు ఎదగాలని, ఆ దిశగా ఇందిరా మహిళా డైరీ విజయం సాధించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ప్రజల ఆశీర్వాదంతో గత ప్రభుత్వం పెట్టిన ఆర్థిక ఇబ్బందులను సైతం అధిగమిస్తున్నా మని, గతంలో చేసిన అప్పుల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని, ఈ భారం అధికంగా ఉన్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని, దసరా నాడు బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ ను ప్రారంభించామని, దీపావళి సందర్భంగా ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరణ చేశామని అన్నారు.

దేశంలో మరే డెయిరీ సాధించని లక్ష్యాలను ఇందిరా మహిళా డెయిరీ విజయాలు సాధించాలని, అమూల్ డైరీ, విజయ డెయిరీ, హెరిటేజ్ డెయిరీలను మించి మనం వ్యాపారం చేయాలని, ఆ రోజు కూడా వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీలో పాల ఉత్పత్తి నుంచి విక్రయం వరకు మహిళలే ఉండేలా కార్యాచరణ తయారు చేశామని అన్నారు.

గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశామని, 5 మండలాల్లోని నిరుద్యోగ యువతకు పశువుల దాణా తయారీ, ప్యాకింగ్ సరఫరా యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. పశువులకు అవసరమైన దాన, పచ్చి గడ్డి ఇంటి దగ్గరికి వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉప ముఖ్యమంత్రి ఇందిరా మహిళా డెయిరీ గురించే మొదట మాట్లాడారని, వారి నిరంతర పర్యవేక్షణ ఫలితంగా 3 నెలల కాలంలో గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇంటిలో పాడి పశువుల కారణంగా ఆర్థికంగా నిలదొక్కు కోవడం, మన పిల్లలకు మెరుగైన చదువులు చదివించడం, మెరుగైన జీవనం సాగించడం సాధ్యమవుతుందని అన్నారు.

మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని 5 మండలాల్లోని అన్ని గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని, అవసరమైన యంత్రాలు ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ప్రతి పాల సేకరణ కేంద్రం నుండి మండల కేంద్రంలో ఉన్న బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ కు పాలు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

ప్రతి మండల కేంద్రంలో బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, అవి పూర్తయిన తర్వాత ప్రతి మండలం నుంచి దాదాపు 5 వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని అన్నారు. 48 గంటల వ్యవధిలో పాడి రైతుల ఖాతాలలో నగదు బదిలీ జరిగేలా కార్యాచరణ తయారు చేస్తున్నామని అన్నారు.

ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇందిరా మహిళా డెయిరీ బ్రాండ్ పేరుతో పాలు విక్రయించేందుకు అవసరమైన ప్లాంట్ నిర్మాణానికి స్థలం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మండల స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని, త్వరలోనే రాష్ట్ర స్థాయి అధికారులు వచ్చి మహిళ డెయిరికి అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డీవో, సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, ఇందిరా మహిళా డెయిరీ చైర్మన్ అన్నపూర్ణ, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

### మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి

పాలేరు అక్టోబర్ 29 ప్రజాజ్యోతి : కూసుమంచి మండలంలోని పోచారం గ్రామంలో పత్తి పంటను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ పసుపు రంగుకు మారిన పత్తి మొక్కలను సాధారణ స్థాయికి తీసుకురావడానికి మరియు పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 5-10 గ్రా. మొక్క వయసు బట్టి లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలనీ, పత్తిలో రసం పీల్చే పురుగులు పచ్చ దోమ, పేనుబంక మరియు పిండినల్లి గమనించడం జరిగిందని వీటి నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి. లి లేదా ఫిప్రోనెల్ 2మి.లి లేదా ఇమిడక్లో ప్రిడ్ 0.25 మి .లి లేదా ఏసిఫేట్ 1.5 గ్రా లేదా ఫ్లోనికామిడ్ 0.3 గ్రా లీటర్ నీటికీ కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా గులాబి రంగు పురుగు ఉనికిని గమనించడం జరిగిందని, ఈ పురుగు నివారణకు ప్రొఫెనోఫోస్



2 మి.లి లేదా క్వినల్ఫాస్ 2 మి.లి లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోచారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కారాగారం సందర్శించిన కలెక్టర్

కరీంనగర్ : జిల్లా కేంద్రంలోని కారాగారాన్ని మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పది స్మార్ట్ టీవీలను జైలు సూపరిటెండెంట్ కె.శ్రీనివాస్ కు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జైలులోని ఖైదీల బ్యారక్ లు తిరుగుతూ వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. కిచెన్, క్యాంటీన్, ఖైదీలు స్వయంఉపాధి పొందే ఫ్యాక్టరీ, టైలరింగ్ రూములను, టెలిఫోన్ రూమ్, లైబ్రరీ, హాస్పిటల్ బ్యారక్ పరిశీలించి జైలులో ఖైదీలకు అందిస్తున్న భోజనం వివరాలను తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ వెళ్లి సరుకుల నాణ్యతను పరిశీలించారు.కలెక్టర్ బ్యారక్ లో టీవీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జైలు జీవితం గడుపుతున్న వారిలో మానసిక ఆందోళనను దూరం చేస్తూ, వారిలో సత్ప్రవర్తనను పెంపొందించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలి అని అన్నారు , అండర్ ట్రయల్ ముద్దాయిలు, ఖైదీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, జైలు నిబంధలకు అనుగుణంగా అన్ని వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు.